PRABHATA GAMANAM
ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

మంగళవారం 24, ఫిబ్రవరి 2026 | సంపుటి :01 | సంచిక :4 | పేజీలు :4



అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్టు కేసముద్రం మండల కేంద్రం ఎంత అభివృద్ధి చెందుతున్న రైల్వే అండర్ బ్రిడ్జ్ తో కష్టాలు పెరిగిపోతూనే ఉన్నాయి. మండలంలోని ప్రజల ప్రయాణికుల సౌకర్యార్థం కేసముద్రం పట్టణ కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి పరిస్థితి ఆగమ్యా గోచరంగా మారింది. కొన్ని కోట్ల రూపాయల భారీ వ్యయంతో రైల్వే అండర్ బ్రిడ్జ్ ని నిర్మించినప్పటికీ ప్రజలకు ప్రయాణికులకు మాత్రం అండర్ బ్రిడ్జి తో అవస్థలు తప్పడం లేదు. లక్షల రూపాయల కాంట్రాక్టులు దక్కించుకున్న స్థానిక నాయకులు కాంట్రాక్టర్లు, దోచుకోవడం దాచుకోవడం తప్ప రైల్వే అండర్ బ్రిడ్జ్ ని మరమ్మతులు చేయని పరిస్థితి ఉందని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. నిత్యం మండల కేంద్రానికి అనేకమంది ప్రజలు, ప్రయాణికులు వివిధ పనుల నిమిత్తం ఈ రైల్వే అండర్ బ్రిడ్జ్ మార్గం ద్వారానే వచ్చి వెలుతుంటారు. అంబేద్కర్ సెంటర్ నుండి గాంధీ సెంటర్ కి, గాంధీ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ కి వాహనాదారులు వెళ్లాలంటే ఈ రైల్వే అండర్ బ్రిడ్జి ఒక్కటే మార్గం. లేదంటే చుట్టూ తిరిగి సుమారు నాలుగు నుంచి ఐదు కిలోమీటర్ల వరకు ప్రయాణం చేసి ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నుంచి వెళ్లాలని ప్రయాణికులు,ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

— ప్రభాత గమనం, మహబూబాబాద్




రైల్వే అండర్ బ్రిడ్జితో

# ఇంకెన్నాళ్లు కష్టాలు!

2

- రాకపోకలకు ప్రజల ఇబ్బందులు
- పరిశీలన వరకే పరిమితమైన నాయకులు
- బిక్కుబిక్కు మంటూ ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు
- రాష్ట్ర నాయకులు ఉన్నా ఫలితం సున్నా
- రైల్వే అండర్ బ్రిడ్జ్ సమస్యను పరిష్కరించాలని వేడుకోలు

# రంజాన్ రోజున తెలంగాణ బడ్జెట్



- మార్చి 16 నుంచి 30 వరకు అసెంబ్లీ సమావేశాలు
- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కేబినెట్
- పలు ముఖ్యమైన నిర్ణయాలకు ఆమోదం

4

తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల తేదీలను నిర్ణయించింది. మార్చి 16 నుంచి 30 వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నారు. మార్చి 16వ తేదీన గవర్నర్ ప్రసంగం.. మార్చి 17, 18వ తేదీల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. ఇక మార్చి 20వ తేదీన తెలంగాణ ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టనున్నారు. మార్చి 19వ తేదీన ఉగాది పండుగ.. 20న రంజాన్ ఉండటం గమనార్హం. అనూహ్యంగా బడ్జెట్ ప్రవేశ పెట్టే రోజు.. రంజాన్ పండగ ఒకేరోజు కావడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది.

— ప్రభాత గమనం, హైదరాబాద్



# తెలంగాణలో జనగణన

- మే 11 నుంచి జూన్ 9 వరకు..
- 34 ప్రశ్నలు, 89 వేల మంది సిబ్బంది

4

# పేదల అభివృద్ధిపై ప్రభుత్వం శ్రద్ధ

- వివిధ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

వివరాలు 4వ పేజీలో...



# టెన్త్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు

- జిల్లాలో 8157 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు
- మార్చి 14, నుండి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

03

మంగళవారం
24.02.2026
www.prabhatagamanam.com
PRABHATA GAMANAM ప్రభాత గమనం తెలుగు దినపత్రిక



- రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పరిశీలనకే పరిమితమవుతున్న నాయకులు
- బిక్కుబిక్కు మంటూ ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు
- రాష్ట్ర నాయకులు ఉన్నా ఫలితం సున్నా
- రైల్వే అండర్ బ్రిడ్జ్ సమస్యను పరిష్కరించాలని వేడుకోలు




# రైల్వే అండర్ బ్రిడ్జితో ఇంకెన్నాళ్లు కష్టాలు!

**మహబూబాబాద్ ఫిబ్రవరి 23(ప్రభాత గమనం):**

అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్టు కేసముద్రం మండల కేంద్రం ఎంత అభివృద్ధి చెందుతున్న రైల్వే అండర్ బ్రిడ్జ్ తో కష్టాలు పెరిగిపోతూనే ఉన్నాయి. మండలంలోని ప్రజల ప్రయాణికుల సౌకర్యార్థం కేసముద్రం పట్టణ కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి పరిస్థితి ఆగమ్యాగోచరంగా మారింది. కొన్ని కోట్ల రూపాయల భారీ వ్యయంతో రైల్వే అండర్ బ్రిడ్జ్ ని నిర్మించినప్పటికీ ప్రజలకు ప్రయాణికులకు మాత్రం అండర్ బ్రిడ్జి తో అవస్థలు తప్పడం లేదు. లక్షల రూపాయల కాంట్రాక్టులు దక్కించుకున్న స్థానిక నాయకులు కాంట్రాక్టర్లు, దోచుకోవడం దాచుకోవడం తప్ప రైల్వే అండర్ బ్రిడ్జ్ ని మరమ్మతులు చేయని పరిస్థితి ఉందని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. నిత్యం మండల కేంద్రానికి అనేకమంది ప్రజలు, ప్రయాణికులు వివిధ పనుల నిమిత్తం ఈ రైల్వే అండర్ బ్రిడ్జ్ మార్గం ద్వారానే వచ్చి వెళుతుంటారు. అంబేద్కర్ సెంటర్ నుండి గాంధీ సెంటర్ కి, గాంధీ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ కి వాహనాదారులు వెళ్లాలంటే ఈ రైల్వే అండర్ బ్రిడ్జి ఒక్కటే మార్గం. లేదంటే చుట్టూ తిరిగి సుమారు నాలుగు నుంచి ఐదు కిలోమీటర్ల వరకు ప్రయాణం చేసి ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నుంచి వెళ్లాలని ప్రయాణికులు,ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చినుకు పడితే చెరువే..

చినుకు పడితే చాలు వివిధ కాలువల ద్వారా అండర్ బ్రిడ్జ్ లోకి మురికి నీరు చేరి చెరువును తలపిస్తూ దుర్గంధాన్ని వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఈ రైల్వే అండర్ బ్రిడ్జి మార్గం కొద్దిగానే ఉండటంతో వర్షం పడినప్పుడు ఈ బ్రిడ్జ్ గుండా నీరు నదిలా ప్రవహించి నివాసముంటున్న ఇండ్లలోకి చేరుతున్నాయి. రైల్వే బ్రిడ్జి నిర్మించిన నాటినుండి నేటి వరకు మురుగు నీటితో పాదచారులకు, ప్రయాణికులకు దర్శనమిస్తూనే ఉంది. అంతేకాకుండా ఈ రైల్వే అండర్ బ్రిడ్జి గుంతలుగా ఏర్పడి దీని గుండా ప్రయాణం చేసిన ప్రయాణికులు ప్రమాదాల బారిన పడిన ఘటనలు ఉన్నాయి. అలాగే వాహనాలు పెద్ద మొత్తంలో పాడైనా సందర్భాలు లేకపోలేదు.

## పట్టించుకోని అధికారులు, యంత్రాంగం

రైల్వే అండర్ బ్రిడ్జితో ఎన్నో ఇక్కట్లు పడుతున్నామని.. మా బాధను పట్టించుకోండి మొర్రో అని స్థానికులు మొర పెట్టుకున్నా అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు వాపోతున్నారు. ఇలా ఎన్నో ఘటనలు జరుగుతున్నా, ప్రజాప్రతినిధులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరును చూసి స్థానికులు మండిపడుతున్నారు. రాత్రి వేళల్లో రైల్వే అండర్ బ్రిడ్జి నుండి ప్రయాణం చేయాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిందేనని ప్రయాణికులు జంకుతున్నారు. ఈ రైల్వే అండర్ బ్రిడ్జి మార్గంలో వెలుతురు లేక కారు చీకట్లు కమ్మేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుంది. ఈ చీకట్ల నడుమా ప్రయాణం చేసిన ప్రయాణికులు, వాహనాలు ఢీకొని పక్కనే ఉన్న కాలువలో పడిపోవడం వంటి ప్రమాదాలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. తిలా పాపం తలా పిరికెడు అన్న చందంగా కాంట్రాక్టర్లు దక్కించుకున్న నాయకులు సొమ్ము చేసుకుంటున్నారే తప్పా పట్టణ ప్రజల బాధలను తీర్చడం లేదు. నూతనంగా కొలువు దీరిన మున్సిపల్ పాలకవర్గమైన ఈ సమస్యపై స్పందిస్తుందా లేదా అనే ప్రశ్నలు సందిస్తున్నాయి. ఈ రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యను పరిష్కరించే నాధుడే లేడా అని మేధావులు అంటున్నారు. గతంలో నూతన



రైల్వే అండర్ బ్రిడ్జిని నిర్మించాలని సంబంధిత రైల్వే అధికారులకు ప్రతిపక్షాలు ప్రజాసంఘ నాయకులు ఎన్నోసార్లు వినతులు సమర్పించిన ఫలితం లేకపోయింది. ఇప్పుడున్న నాయకులు ఇదిగో తోక అదిగో పులి అన్నచందంగా రైల్వే అండర్ బ్రిడ్జ్ సమస్యను తీరుస్తామని ఊరిస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి సమస్య జఠిలం కాకముందే నూతన రైల్వే అండర్ బ్రిడ్జ్ ని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. మరి సంబంధిత అధికారులు నూతన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపడతారా లేదా వేచి చూడాల్సిందే మరి.



# వర్కింగ్ జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు, స్థలాలివ్వాలి

**- రవిచంద్ర వర్కింగ్ జర్నలిస్టు, కేసముద్రం**



**కేసముద్రం ఫిబ్రవరి 23(ప్రభాత గమనం):** వర్కింగ్ జర్నలిస్టులకు రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లు,ఇండ్ల స్థలాలను ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్టు పి.రవిచంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆదివారం నాడు ఓ పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు....కేసముద్రం మండలంలోని జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు.ఇందుకోసం ప్రభుత్వ పెద్దలను కలిసి వినతి పత్రాలను అందజేస్తామన్నారు.గత ప్రభుత్వాల పాలనలో జర్నలిస్టులు నిరాధరణకు గురయ్యారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక చోరవ చూపాలన్నారు. జర్నలిస్టులకు నగదు రహిత వైద్య ఆరోగ్య సేవలు అందించడంతో పాటు,జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఉచిత విద్యను అందించాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు.మండలంలోని ప్రభుత్వ భూముల్లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.అర్హులైన జర్నలిస్టులకు అక్రిడియేషన్ కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు.మండలంలో గుర్తింపు కలిగిన వివిధ పత్రికల,ఛానల్ లో జర్నలిస్టులుగా గత కొన్ని ఏళ్లుగా పనిచేస్తున్న చాలామంది దారిద్ర రేఖకు దిగువన ఉండి జీవనం సాగిస్తున్నారని తెలిపారు.సామాజిక బాధ్యత కలిగిన జర్నలిస్టులుగా అనేక కథనాల ద్వారా ప్రజలను చైతన్య పరచడమే కాకుండా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహరిస్తూ వివిధ అధికారిక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలకమైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.ఈ క్రమంలో ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు స్థలాలను కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



# ప్రజావాణి అర్జీలకు పరిష్కారం చూపాలి

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ ఫిబ్రవరి 23(ప్రభాత గమనం): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే వినతులను ప్రాధాన్యత క్రమంలో స్వీకరించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని బాధితుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..క్షేత్రస్థాయి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన పూజరి సుశీల తనకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లుకు సంబంధించిన స్లాబ్ పూర్తి చేసి వేరిఫికేషన్ పూర్తయి సాంక్షన్ కాని డబ్బులను వెంటనే ఇప్పించగలరని కోరారు. అలాగే ఇనుగుర్తి మండలం మీట్యాతండా కు చెందిన రైతులు తాము ముప్పయేళ్లుగా సాగు చేస్తున్న భూములకు పట్టాలను మంజూరు చేసి ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. పట్టణంలోని బేతోల్ గ్రామానికి చెందిన గ్రామస్తులు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల కు చెందిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించి వేరొకరికి అమ్మారని అట్టి స్థలాన్ని విచారణ చేసి సమస్యని పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణిలో మొత్తం 131 దరఖాస్తులను పరిష్కారానికి కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్.పి సీ ఈఓ పురుషోత్తం, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు, శ్రీనివాసరావు, డి.పి.ఓ హరిప్రసాద్, డీఎంహెచ్ఓ డాక్టర్ బి.రవి రాథోడ్, డీఏవో సరిత ఉన్నారు.

# టెన్త్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- **జిల్లాలో 8157 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు**
- **మార్చి 14, నుండి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు**
- **జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ ఫిబ్రవరి 23(ప్రభాత గమనం): సోమవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పదవ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, వైద్య, సమాచార, పంచాయతి రాజ్, రవాణా, విద్యుత్తు,ఆర్టీసీ, ట్రెజరి, పోస్టల్, మున్సిపల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మార్చి 2026లో పరీక్షల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వ పరీక్షల నియంత్రణాధికారి, హైదరాబాద్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు జరుగనున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షల నిర్వహణలో ఎటువంటి అంతరాయం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన భద్రతా చర్యలు, రవాణా సౌకర్యాలు, వైద్య సదుపాయాలు, విద్యుత్ సరఫరా, ప్రశ్నాపత్రాల రవాణా వంటి తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలీస్ బందోబస్తు మధ్య ప్రశ్న, జవాబు పత్రాలు తరలించాలని సూచించారు. జిల్లాలో 45 కేంద్రాల్లో (8157) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నట్లు తెలిపారు. పర్యవేక్షణకు ఫ్లైయింగ్ స్కాడ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలు మూసి వేయాలని,144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో అత్యవసర సేవలకు వైద్య కేంద్రాలు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని, అలాగే 108 వాహనా లు, ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వార్డులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి అనువుగా అదనపు బస్సులు నడపాలని తెలిపారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని పంచాయతీ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు క్రిష్ణవేణి, గణేష్, డీఈవో రాజేశ్వర్, డీఎస్పీ తిరుపతిరావు, మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్, ఆర్టీసీ, పోస్టల్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ నాయకులను విడుదల చేయాలి

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు**

**కేసముద్రం ఫిబ్రవరి 23(ప్రభాత గమనం):**

బందుకు పిలుపునిచ్చిన బిజెపి నాయకులను అక్రమ అరెస్టు చేయడం సిగ్గుచేటని,వారిని వెంటనే విడుదల చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నాడు స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ మండల నాయకులు నోటికి నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పాల్గొని మాట్లాడారు...బాన్సువాడలోని ఓ హిందూ మహిళపై, మతోన్మాదులు అత్యాచారయత్నానికి పాల్పడటం దుర్మార్గమన్నారు.దీంతో బంద్ కి పిలుపునిచ్చిన బిజెపి, హిందూ సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పిరికిచేష్ట పనులను మానుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ద్వంద వైఖరిని దాస్టికాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.వారిని వెంటనే విడుదల చేసి, అసలైన నేరస్థుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార అహంకారానికి, ప్రభుత్వ బెదిరింపులకు భారతీయ జనతా పార్టీ భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు.అక్రమ అరెస్టులు, పోలీసుల నిర్బంధాలు కాషాయ ప్రభంజనాన్ని ఆపలేవని ధ్వజమెత్తారు. తెలంగాణ సమాజం కోసం, ప్రజల హక్కుల కోసం బిజెపి నాయకులు, కార్యకర్తలు చేస్తున్న అలుపెరగని పోరాటమే ఇదన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి ,కేసముద్రం మున్సిపాలిటీ కన్వీనర్ నాగేశ్వరా చారి ,వెలిశాల సవిన్ ,సింగంశెట్టి మధుకర్ ,లంకలపల్లి శ్రీనివాస్, అనిల్ మంచు లక్ష్మీనారాయణ, బానోత్ సంపత్ చక్రధర్ ,రమేష్, వీరభద్ర చారి పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

కేసముద్రం ఫిబ్రవరి 23(ప్రభాత గమనం): గ్రామీణాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఎంపీడీవో హరీష్ అన్నారు. సోమవారం కేసముద్రం రైతు వేదికలో వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వార్డుమెంబర్లకు పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక మైన బాధ్యతలు కట్టబెట్టిందన్నారు. వార్డుల్లో సమస్యలు గుర్తించి పరిష్కరించడంలో చురుగ్గా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలన్నారు. పంచాయతీరాజ్ చట్టం, గ్రామసభల నిర్వహణ, ఆర్థిక వ్యవహారాలు, అభివృద్ధిపథకాల అమలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వార్డు సభ్యులకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

# కౌన్సిలర్ శారద సురేష్ యాదవ్ కు ఘనంగా సన్మానం

**కేసముద్రం ఫిబ్రవరి 23(ప్రభాత గమనం):**

ఇటీవలె కేసముద్రం మున్సిపాలిటీ పదవ వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందిన మేకల శారదా సురేష్ యాదవ్ లను విలేజ్ కేసముద్రం యాదవ సంఘం వారి ఆధ్వర్యంలో సోమవారం నాడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదవ వార్డును అభివృద్ధి పథంలో నడిపించాలని కౌన్సిలర్ ను కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల వీరన్న,వేల్పుల వెంకన్న, నిమ్మల సారయ్య,మేకల ఐలయ్య, కాసాని ఐలయ్య, బాషబోయిన వెంకన్న ,కోడి కుమార్,



నిమ్మల కుమార్, కషరబోయిన ఉపేందర్, సునీల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

PRABHATA GAMANAM ప్రభాత గమనం తెలుగు దినపత్రిక

# రంజాన్ రోజున తెలంగాణ బడ్జెట్

- మార్చి 16 నుంచి 30 వరకు అసెంబ్లీ సమావేశాలు
- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన తెలంగాణ కేబినెట్ ..
- పలు ముఖ్యమైన నిర్ణయాలకు ఆమోదం

**ప్రభాత గమనం, హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల తేదీలను నిర్ణయించింది. మార్చి 16 నుంచి 30 వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నారు. మార్చి 16వ తేదీన గవర్నర్ ప్రసంగం..



మార్చి 17, 18వ తేదీల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. ఇక మార్చి 20వ తేదీన తెలంగాణ ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టనున్నారు. మార్చి 19వ తేదీన ఉగాది పండుగ.. 20న రంజాన్ ఉండటం గమనార్హం. అనూహ్యంగా బడ్జెట్ ప్రవేశ పెట్టే రోజు.. రంజాన్ పండగ ఒకేరోజు కావడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది. మరోవైపు.. తెలంగాణ కేబినెట్ సమావేశంలో మరిన్ని నిర్ణయాలకు ఆమోదం లభించింది. తాజా నిర్ణయాలతో రాష్ట్ర వైద్య రంగంలో కీలక సంస్కరణలు తీసుకురానున్నారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పేరును ఇక నుంచి డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ గా మారుస్తూ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ నిర్ణయంతోపాటు ఇప్పటివరకు తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉన్న ఉద్యోగులను ఇక నుంచి పూర్తిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించనున్నారు. ఈ నిర్ణయంతో వేలాది మంది వైద్య సిబ్బందికి లబ్ధి చేకూరనుంది.

### మెట్రో స్వాధీనానికి సబ్ కమిటీ

హైదరాబాద్ మెట్రోను స్వాధీనం చేసుకోవాలని ఇప్పటికే నిర్ణయించగా.. దానికి సంబంధించి నలుగురు మంత్రులతో కలిసి కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఖమ్మంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి 20 ఎకరాల భూమిని కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులకు భూ కేటాయింపులు చేస్తూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరులో జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ) కాలేజీ నిర్మాణానికి 70 ఎకరాల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. మరోవైపు.. టీజీఎస్ఆర్టీసీకి ఒలెక్ట్రా అనే సంస్థ 1085 ఎలక్ట్రిక్ బస్సులను అందించనుంది. పీఎం ఈ-డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రిక్ బస్సులను సరఫరా చేయనుంది. దీనికి సంబంధించి తాజాగా టీజీఎస్ఆర్టీసీ లెటర్ ఆఫ్ ఇంటెంట్ జారీ చేసింది.



## అణగారిన వర్గాల అభివృద్ధి కోసం

# ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- వివిధ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**మహబూబాబాద్ ఫిబ్రవరి 23(ప్రభాత గమనం):**

అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ, వివిధ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని ఇందిరమ్మ ప్రభుత్వమేనని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం మహబూబాబాద్ పట్టణం లో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పరిశీలన నిమిత్తం వచ్చిన ఆయన ఇల్లందు రోడ్డులోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ క్యాస్ట్, షెడ్యూల్ ట్రైబల్, అన్ని వర్గాల పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా వివిధ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న ఏకైక రాష్ట్రం ఇందిరమ్మ రాజ్యం అని అన్నారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన నిధులను వారికి కేటాయిస్తూ వారి కాలనీ యువత యువకుల విద్య అభివృద్ధి కోసం అంబేద్కర్ ఓవర్సీస్ పథకం ప్రవేశపెట్టి ఉన్నత చదువుల కోసం విదేశాల కు పంపడం జరుగుతుందని, ఆర్థికపరంగా ఎదగడానికి చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పించడం జరుగుతుందని అన్నారు. ఎస్సీ,ఎస్టీ కేసుల విచారణ త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన వారికి న్యాయం జరిగేలా ప్రత్యేక చర్యలు చట్టాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ పయనించి, విద్య, ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆయన కోరారు. అంతకు ముందు జిల్లాకు చేరుకున్న చైర్మన్ కి మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ అధికారులు శ్రీనివాసరావు, దేశీ రామ్ నాయక్, తదితరులు స్వాగతం పలికారు.పట్టణంలోని 17వ డివిజన్, ఇల్లందు రోడ్డు ఎస్సీ కాలనీ సందర్శించి వారికి ప్రభుత్వ పరంగా అందించిన గృహాలను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి పక్క ఇండ్లు అంతర్గత రోడ్లు కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో జనగణన..

- మే 11 నుంచి జూన్ 9 వరకు..
- 34 ప్రశ్నలు, 89 వేల మంది సిబ్బంది

**ప్రభాత గమనం, హైదరాబాద్ :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జనగణన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. తాజా కేబినెట్ భేటీలో కీలక ఆమోదం కల్పించింది. తెలంగాణలో జనగణను అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర సర్కార్ సర్వసన్నద్ధం అవుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా కీలక నిర్ణయాలకు బీజం పడింది. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం జనగణన ప్రక్రియలో జరగాల్సిన తొలి విడత ఇళ్ల గణన (హౌజ్ లిస్టింగ్ ఆపరేషన్) అంశంపై ఈ మంత్రివర్గ సమావేశంలోనే సుదీర్ఘంగా చర్చలు జరిపారు. మే 11వ తేదీన ఈ ఇండ్ల గణన ప్రక్రియను ప్రారంభించి జూన్ 9వ తేదీ వరకు పూర్తి చేసేలా ప్లాన్ సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఈ ఇళ్ల గణన (హౌజ్ లిస్టింగ్) ప్రక్రియ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తయారు చేసిన 34 ప్రశ్నలతో కూడిన నమూనా పత్రాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉపయోగించనుంది. ఈ ఇళ్ల గణనలో సుమారు 84 వేల మంది ఎన్యుమరేటర్లను నియమించనున్నారు. ఎన్యూమరేటర్లకు దిశానిర్దేశం చేసేందుకు 5 వేల మంది నోడల్ ఆఫీసర్లను కూడా నియమించనున్నారు. దీంతో మొత్తంగా ఈ ఇళ్ల గణన ప్రక్రియలో 89 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు భాగస్వాములు కానున్నారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌కు సన్మానం

**కేసముద్రం ఫిబ్రవరి 23(ప్రభాత గమనం):**

పాస్టర్స్ ఫెలోషిప్ పరలోక ప్రార్థన సహవాసం వారి ఆధ్వర్యంలో కేసముద్రం మున్సిపాలిటీ చైర్మన్ సునీత వెంకన్న,వైస్ చైర్మన్ అల్లం రమ నాగేశ్వరరావు లను మర్యాదపూర్వకంగా కలిసి సోమవారం నాడు ఘనంగా సన్మానించారు. మున్సిపాలిటీ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థనలు చేశారు.కేసముద్రం మున్సిపాలిటీని సమస్యల రహిత పట్టణంగా మార్చాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బనిశెట్టి వెంకటేష్, జాన్ మహబూబ్, జాన్ వెస్లీ, జోసెఫ్, పుల్లెంల శ్రీధర్, డేవిడ్, విజయ, దీవెన తదితరులు పాల్గొన్నారు.

